


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com





ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
బుధవారం | 8 | మే | 2024 | పేజీలు : 8


## నేడు ప్రధాని మోడీ రాక

ఎన్నికల బహిరంగ సభలో ప్రసంగం

ప్రధాని నరేంద్ర మోడీ జిల్లాకు వస్తుండటంతో భారీ ఏర్పాట్లు

బిజేపి శ్రేణుల్లో జోష్

8 లో





### తెలంగాణ వర్సెస్ గుజరాత్

# ఎవరు గెలుస్తారో చూద్దాం

నీతి, జాతి లేని వాడు కేసీఆర్

బిడ్డ బెయిల్ కోసం పార్టీని తాకట్టు పెట్టి వరంగల్ సీటును తెగ నమ్ముకున్న కేసీఆర్

తెలంగాణను విధ్వంసం చేసిన కేసీఆర్

తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను బండ కేసి కొట్టారు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

'హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 07, మేజర్ న్యూస్ : తెలంగాణ వర్సస్ గుజరాత్ ఎవరు గెలుస్తారో చూద్దామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆ పక్కన మోది, అమిత్ షా, ఈ పక్కన మీ అన్న రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ఉన్నారని మే 13న జరగబోయే ఎన్నికలలో గుజరాత్ టీమ్‌ను డక్‌బౌట్ చేసి చిత్తు చిత్తుగా ఓడించాలని రేవంత్ రె డ్డి పిలుపు నిచ్చారు. నీతి జాతి మిగతా 2లో..


## అంతా పరిశీలించాం నివేదిక ప్రభుత్వానికి అందజేస్తాం

ప్రాజెక్టు నిర్మాణంలో పాలనను గమనించాం

అధికారుల నుంచి సమాచారం సేకరించాం

జ్యూడీషియల్ కమిషన్ ఛైర్మన్ రిటైర్డ్ జస్టిస్ పినాకి చంద్ర గోష్, అధికారులతో కలిసి ప్రాజెక్టు పరిశీలన

8 లో



### కాళేశ్వర ముక్తేశ్వర పుణ్య క్షేత్రాన్ని దర్శించుకున్న సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి దంపతులు



8 లో

## రడం భరత్‌తో ఏమైనా ప్రాబ్లమా?

వాట్సప్ గ్రూప్‌లో చక్కర్లు కొడుతున్న మంత్రి కొండా సురేఖ- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఫోన్ సంభాషణ

గీసుగొండలో తమ అనుచరులకు ఎవ్వరికీ అన్యాయం జరిగిన ఊరుకోం

దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

2 లో

## భారీ వర్షం ఈదురు గాలులతో నేల వాలిన చెట్లు

వరి పంటలకు భారీ నష్టం...

ఆందోళనలో రైతాంగం

7 లో



## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

### మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి



కాటారం, మే 07, మేజర్ సూర్య న్యూస్: ఈనెల 13న నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీ గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమనూరి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం కాటారం మండల ఒడిపిలవంచ గ్రామంలో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి విస్తృతంగా ప్రచారం చేపట్టారు. అనంతరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పదేళ్లపాటు పాలన కొనసాగించిన బిఆర్ఎస్ ప్రభుత్వం చేయని సంక్షేమ పథకాలను అధికారంలోకి వచ్చిన మూడు నెలలకే అమలు చేసి చూపించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేననీ అన్నారు. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ ప్రధానిగా చూడాలని, బిజెపి ప్రజా వ్యతిరేక ప్రభుత్వం పోవాలని ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచుల టి దేవేందర్ రెడ్డి, బాసాని రఘువీర్, కోడి రవికుమార్, శ్రీధర్, బండం వసంత రెడ్డి, మొగిలి రాజకుమార్, అయిత లక్ష్మణ్ రెడ్డి, తదితరులు ఉన్నారు

### బలరాం నాయక్ గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం



చెన్నారావుపేట మే 7 (సూర్య మేజర్ న్యూస్): మహబూబాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోరుతూ కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంగళవారం గురిజాల గ్రామంలో ఇంటింటి ప్రచారం కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను పంచుతూ వివరించారు. చేతి గుర్తుకు ఓటు వేసి బలరాం నాయక్ ను అధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నర్సంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు గుర్రం అచ్చయ్య, నాయకులు గజ్జి రాజు, కర్నాటి పార్వతమ్మ, మెట్టు రమేష్, బండారి చందర్ రావు, గొడిశాల శ్రీను, మడిపెద్ది రాములు, అల్లి రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### రడం భరత్‌తో ఏమైనా ప్రాబ్లమా?

గీసుగొండ మే7 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన కొండా దంపతులు అనుచరుడు రడం భరత్ ఇటీవల బి.ఆర్.ఎస్ నుండి కొండా దంపతుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. రడం భరత్ కొండా దంపతుల సమక్షంలో కాంగ్రెస్ లో చేరడం రేవూరి వర్గానికి ఇష్టంలేదు. గత కొన్ని రోజులుగా ఇదే విషయమై గీసుగొండలో గ్రూపు రాజకీయాలు నడుస్తున్నాయి.తాజాగా మంత్రి కొండా సురేఖ రేవూరి ప్రకాష్ రెడ్డి ఫోన్ సంభాషణ వాట్సప్ గ్రూప్ లో వైరల్ అవుతుంది. ఫోన్ సంభాషణలో భరత్ తో నీకు ఏమన్నా ప్రాబ్లమా అని కొండా సురేఖ రేవూరి ప్రకాష్ రెడ్డిని ప్రశ్నించారు.ఎవరి సమక్షంలో చేరితే ఏంటి ? కాంగ్రెస్ పార్టీ లొనే కదా ఉంది, మండలం లోపార్టీని బలోపేతం చేసింది రడం భరత్ అని కొండా సురేఖ రేవూరితో అన్నారు.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన రడం భరత్ ను ఎందుకు దూరం పెడుతున్నారు? కొత్తగా పార్టీలోకి వచ్చేవారిని ఎందుకు తీసుకుంటున్నారని కొండా సురేఖ రేవురి ప్రకాష్ రెడ్డిని ప్రశ్నించారు అంతే కాకుండా ఇనుగాల వెంకటరామిరెడ్డి ,గీసుగొండ ఎంపీపీ సౌజన్య పై కూడా కొండా సురేఖ ఆరోపణలు చేశారు.రడం భరత్ ఎంపీపీ కావాల్సింది,సౌజన్య ఎంపీపీ అయిందని కొండా సురేఖ అన్నారు.రడం భరత్ పై కేసు ఎందుకు పెట్టారని,భరత్ ను పార్టీ లో కలుపుకొని పోవాలని లేకుంటే గీసుగొండ లో గ్రూప్ రాజకీయాలు అవుతాయని ఆమె హెచ్చరించారు.

## తెలంగాణ వర్సెస్ గుజరాత్

# ఎవరు గెలుస్తారో చూద్దాం

మొదటి పేజీ తరువాయి..

లేని వాడు కేసీఆర్ అని బిడ్డ బెయిల్ కోసం పార్టిని తాకట్టు పెట్టి వరంగల్ సీటును తెగ నమ్ముకున్న వాడు కేసీఆర్ అని పేర్కొన్నారు. బిడ్డ బెయిల్ కోసం కార్యకర్తలను తాకట్టు పెడితే కార్యకర్తలు చూసు కుంటూ ఉంటారను కుంటు న్నావా కేసీఆర్ మావాళ్లకు నీ రంగు, రుచితెలుసు కాబట్టి డిసెంబర్‌లో కేసీఆ ర్‌ను బండ కేసి కొట్టారని చెప్పారు. తెలంగాణ ను సర్వం నాశనం చేసి తెలంగాణ ను విధ్వంసం చేస్తే డిసెంబర్ ఎన్నికల్లో కేసీఆర్ ను ప్రజలు బండ కేసి కొట్టి బొర్లా పడ వేసి బొక్కలు విరగొట్టిన్నారని తెలిపారు. కారు రాదని





బస్సు ఎక్కిన కేసీఆర్ కాంగ్రెస్ పార్టిని, నన్ను విమర్శిస్తున్నాడని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న 48 గంటల్లో ఆర్డిసి బస్సులోమహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కలిపించినట్లు చెప్పారు. మూడు నెలలో 30 వేల ఉద్యోగాలు ఇ చ్చామన్నారు. 40 లక్షల కటుంబాలకు 500 రూపాయలకే గ్యాస్ సిలండర్లు వాళ్ల ఇంటికి చేరుస్తున్నామన్నారు. తెల్ల కార్డు ఉన్న 50 లక్షల మందికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు చెప్పారు. అనంతరం కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య మాట్లాడారు. కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ , ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు

# కాంగ్రెస్‌తో బీసీల అభివృద్ధి



### ప్రధాని మోడీ, కేసీఆర్ బీసీల ను మోసం చేశారు

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్

హన్మకొండ, ఏప్రిల్ 07 (మేజర్ న్యూస్): దేశవ్యాప్తంగా బీసీ సమస్యలు పరిష్కారం కావాలన్నా కులగనణ చేయాలన్న కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవి కృష్ణ గౌడ్ అన్నారు. మంగళవారం కాజీపేట ఫాతిమా నగర్ లోని వైష్ణవి గ్రాండ్ హోటల్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో రవికృష్ణ గౌడ్ మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల్లో బీసీ సంఘాలు ఇండియా కూటమికి మద్దతు ఇస్తున్నాయని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థులకుబీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని రవికృష్ణ గౌడ్ ప్రకటించారు. దేశంలో అన్ని పార్టీలు బీసీలను మోసం చేశాయని, అలాగే పార్టీలకు దూరంగా ఉంటే తమ సమస్యలు పరిష్కారం కావన్నారు. దేశవ్యాప్తంగా కులగనణ చేపడతామని బీసీ జనాభా ప్రాతి పదికనఓబీసీ రిజెర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని రవి కృష్ణ గుర్తు చేశారు.బీసీ లో యూనిట్ లేకపోవడంతో, చైతన్యం లేక ఇన్నేళ్లు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.బీసీ బిడ్డగా చెప్పుకొనే ప్రధాని నరేంద్ర మోడీ పదేళ్లుగా బీసీలను మోసం చేశారని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయలేదని ధ్వజమెత్తారు. టిఆర్ఎస్ పదేళ్లుగా బీసీలను అడగడుగున రాజకీయంగా అడ్డుకుంటే గత అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ ను బీసీలు కాల్చి వాత పెట్టారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో కాంగ్రెస్ గెలిస్తే మొదటి సంతకం బీసీ కుల గణన పై మొదటి సంతకం చేస్తామని చూపినట్లు గుర్తు చేశారు.

ఎంపీ ఎన్నికల్లో బీసీలందరు ఐక్యమై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లను బారి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చు ఆనందం, తమ్మల శోభారాణి, రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల సంపత్ కుమార్,బోనగాని యాదగిరి గౌడ్,పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి రాజగోపాల్, ఆముదాల మల్లేశం గౌడ్, దేవేందర్, జ్ఞానేశ్వర్, ఏరుగొండ రమేష్, కాసగాని అశోక్, పంజాల మధు, గూడూరు బాలాజీ, రాము, శ్రీనివాస్,రవి తదితరులు పాల్గొన్నారు.

# పంచముఖిలో హనుమాన్ స్వాముల సందడి

**మాలాధారణ కోసం బారులు తీరిన స్వాములు**

**ప్రారంభమైన 21 రోజుల అర్ధమండల దీక్షలు**

**జై శ్రీరామ్ జై హనుమాన్ నామస్మరణలతో మారుమ్రోగిన ఆలయం**

**దక్షిణ భారతదేశంలోనే రెండవ స్థానంగల ఆలయం**

గీసుగొండ మే7 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారిలో ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ మలాధారణ మహోత్సవాలు ప్రారంభం అయ్యాయి.21 రోజుల అర్ధమండల





దీక్షలకోసం హనుమాన్ స్వాములు పెద్ద ఎత్తున తరలివచ్చారు.దీక్షలో భాగంగా హనుమాన్ భక్తులకు అర్చకులు జాగర్లపూడి అయ్యప్ప శర్మ మలాధారణ చేశారు.దక్షిణ భారతదేశంలోనే రెండో స్థానంలో ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహం ఎంతో విశిష్టత ను సంతరించుకుంది.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు జాగర్లపూడి అయ్యప్ప శర్మ మాట్లాడుతూ హనుమాన్ మాలాధారణ మహోత్సవాల్లో 21 రోజులు అర్ధమండల దీక్షలు మే 7వ తేదీ నుండి మే12వ తేదీ వరకు జరుగుతాయని,11 రోజుల ఏకాదశదిన దీక్షలు మే 18వ తేదీ నుండి మే 23వ తేదీ వరకు మాలాధారణలు జరుగుతాయని తెలిపారు .మలాధారణ కోసం జిల్లా నలుమూలల నుండి హనుమాన్ స్వాములు పెద్ద ఎత్తున వస్తున్నారని ,భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మలాధారణ మహోత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులవ్వలని కోరారు. మలాధారణ కోసం ఆలయానికి వచ్చే హనుమాన్ స్వాములకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మెన్ సీతా ఆనంద్ సా, కుమార్ సా తెలిపారు.



## కడియం కావ్యను గెలిపించాలి

**సీపీఎం నాయకులు బ్రహ్మాచారి**

గీసుగొండ మే7 మేజర్ న్యూస్ సూర్య :మండలంలోని కొమ్మాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని కోరుతూ సిపిఎం పార్టీ, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఎం నాయకులు తొగటి బ్రహ్మాచారి మాట్లాడుతూ ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య ను భారీ మెజారిటీతో గెలిపించాలని,రైతు వ్యతిరేకి ,రైతుల మరణానికి కారణమైన బీజేపీని ఓడించాలని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్,సీపీఎం నాయకులు స్వామి,మోహన్ రెడ్డి, సుధాకర్ ,తిరుపతి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండు ఎండల్లో చల్లటి తాటి ముంజలు





మహబూబాబాద్, రూరల్, మే 7,మేజర్ న్యూస్ (సూర్య): ఎండకాలం వచ్చిందంటే చాలు పల్లె, పట్నం తేడా లేకుండా ఎక్కడ చూసినా తెల్లతెల్ల ముంజలు ముత్యపు చిప్పల్లా మెరిసిపోతూ కనిపిస్తాయి.

## కావ్య గెలుపు కోసం మైనార్టీ నాయకుల ప్రచారం




గీసుగొండ మే7 మేజర్ న్యూస్ సూర్య :మండలంలోని జాన్ పాక లో మైనార్టీ నాయకులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ,డివిజన్ అధ్యక్షులు పసునూరి వేణుగోపాల్ ఆదేశానుసారం ఇంటింటి ప్రచారం నిర్వహించినట్లు కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఎం.డి జానీ తెలిపారు.ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మెజార్టీ తో గెలిపించి,దేశ భవిష్యత్తును కాపాడాలని అన్నారు. కార్యక్రమంలో ఆదర్శనగర్ ఇంచార్జ్ షేక్ దస్తగిరి, ఎం.డి రఫిక్,మీర్ మొహాళ్ల కమిటీ అధ్యక్షులు ఎం.డి నజీర్,ఉపాధ్యక్షులు ఎం.డి గౌస్ ,ముస్లిం మహిళలు ,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త గెలుపు కోసం శ్రమించాలి



మరిపెడ, మే 07,మేజర్ న్యూస్(సూర్య): కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త పార్లమెంట్ ఎన్నికల గెలుపు కోసం శ్రమించాలని ఉల్లేపల్లి కాంగ్రెస్ నాయకులు బొడ్డు వెంకన్న అన్నారు .మంగళవారం మరిపెడ మండలం ఉల్లెపల్లి గ్రామంలో పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింట ప్రచారం నిర్వహించారు. ప్రజల కోసం పాటుపడేది కేవలం కాంగ్రెస్ పార్టీ అని మనందరి లక్ష్యం బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎలా అయితే కలిసికట్టుగా పనిచేసే డాక్టర్ రామచంద్రనాయక్ ని గెలిపించాము అదే తరహాలో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గెలుపు కొరకు పాటుపడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్దోజు వెంకన్న,చింతోజు ధనమ్మ ,ఊళ్లోజు జానయ్య, మన్యం నరేష్, బంటు కర్ణాకర్, మద్దోజు మురళీకృష్ణ, బొడ్డు ఉపేందర్,బంటు వీరభద్రం, బంటు లింగయ్య, నవిల సావిత్రి ,బంటు ఎల్లయ్య, నావిల్ల రాములు, గోపయ్య తదితరులు ఉన్నారు.



## కన్నాయిగూడెంలో ఆశా డే నిర్వహణ

కన్నాయిగూడెం, మే 07(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు అభినవ్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఆశా డే కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం జరిగిన జిల్లా కలెక్టర్ మీటింగులో రివ్యూ చేసిన అంశాలను ఆశాలకు వివరించడం జరిగిందన్నారు. ప్రతినెల వారి వారి కార్యక్రమాల టార్గెట్లను ఎప్పటికప్పుడు అధిగమించలని పలు సూచనలు చేశారు. ఏఎన్ఎంలు వారివారి రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. టీబీని వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఏఫ్ క్యాంపులను సద్వినియోగం చేసుకుని నాణ్యమైన తెమడ నమూనాలను పంపవలసిందిగా హెచ్చరించారు. నీతి ఆయోగ్ ప్రవేశపెట్టిన ఆకాంక్షాత్మక బ్లాకులో మన కన్నాయిగూడెం మండలం ఎంపిక అవ్వడం తద్వారా అందులో ఆస్పిరేషనల్ బ్లాకులో ఫెల్లో రవిష్ ను నియమించడం జరిగిందన్నారు. అనంతరం రవీష్ మాట్లాడుతూ ఆకాంక్ష ఆత్మక బ్లాక్ లో భాగంగా అన్ని విభాగాల సహాయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయావలసిందిగా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ రమణ కుమారి, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్స్ మరియు పలువురు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి



చెన్నారావుపేట మే 7 (సూర్య మేజర్ న్యూస్): మృతుడి కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరామర్శించారు. చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన గాదగోని సదయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంగళవారం సదయ్య చిత్రపటం వద్ద పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులు రాజు, చిరంజీవిలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్, నాయకులు బొంత శ్రీను, మాజీ సర్పంచ్ మేకల నర్సయ్య, మాజీ ఎంపీటీసీ గుగులోతు ఈర్య, కుండె కుమారస్వామి, జోరు వీరయ్య, చెవ్వ వెంకటేశ్వర్లు, పోలెపల్లి బిక్షపతి, లక్క విజయ్, వనపర్తి శోభన్ కుమార్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఈదురు గాలులకు రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### నేతకానీ డివిజన్ అధ్యక్షులు, జనగం ప్రవీణ్ కుమార్



ఖానాపూర్ మే 07, సూర్య న్యూస్: ఖానాపూర్ మండలంలో మండల వ్యాప్తంగా మంగళవారం రోజు దాదాపు 2:30 నిముషాల ప్రాంతంలో ఇదురు గాలులు (వాతావరణం మార్పులు )చాలా వేగంగా వచ్చాయి. నేతకానీ డివిజన్ అధ్యక్షులు జనగం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ యాసంగి పంట వేసిన రైతులు అప్రమత్తంగా ఉండాలి వరి కోత కోసిన వారు పరదలు (టార్పాలిన్ )ముందుగానే తెచ్చి ఉంచుకోవాలి, రోడ్ల మీద లేదా కాలి స్థలంలో వడ్లు అరపోసుకున్న రైతులు జాగ్రత్త గా ఉండాలి.నోటి కి వచ్చిన బుక్క దూరం కాకుండా జాగ్రత్త గా ఉండాలని అన్నారు,అలాగే గ్రామాలలో శిథిలమైన ఇండ్లలో ఉండే ప్రజలు 'మే' నెలలో వడగాళ్లులు , ఇదురు గాలులు వస్తాయి కనుక జర భద్రంగా ఉండాలి అని వారు అన్నారు.

## మాలోతు కవిత గెలుపును ఎవరు ఆపలేరు

### బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు



మంగపేట, మే 7, సూర్య(మేజర్ న్యూస్):మహబూబాబాద్ పార్ల మెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎం పీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపును ఎవరు ఆపలేరని బిఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు హాజరై మాట్లాడుతున్న మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మళ్లీ ఓట్ల కోసం రైతు రుణమాఫీ ఆగస్టు 15 తారీకు చేస్తానని మాయమాటలు చెబుతున్నారని అన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి, జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందం, పిఏసిఎస్ చైర్మన్ తోట రమేష్, జిల్లా నాయకులు, కాకులమర్రి ప్రదీప్ రావు, తాటి కృష్ణ, సీనియర్ నాయకులు, ఆళ్ల జనార్దన్, కోరం నర్సింహులు, చిన్నదర్ చక్రధర్, యర్రంకాని మురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూములకు పట్టాలు ఇచ్చే బాధ్యత నాది



### ఎమ్మెల్యే మురళి నాయక్

### గత తొమ్మిది సంవత్సరాలు చేసిన అక్రమాలను అరికట్టడమే నా లక్ష్యం



నెల్లికుదురు మే 7 మేజర్ న్యూస్(సూర్య) పేద ప్రజలుగత తొమ్మిదేళ్లగా పోడు భూముల పట్టాల కోసంపోరాడినఅధికారులు చేసిన అక్రమాలకు ప్రజలే బల య్యారని, పోడు భూములకు పట్టాలు ఇచ్చే బాధ్యతనాది అని మహబూబాబాద్ శాసనసభ్యులుభూక్య మురళి నాయక్అన్నారు.మంగళవారం మండలంలోని ఆలేరు గ్రామంలో ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ నిమెజారిటీతో గెలిపించా లనిమురళి నాయక్ గడపగడపకు తిరుగుతూవిస్తృతంగాప్రచారాన్ని నిర్వహించి, ఉపాధి హామీ కూలీలతోకష్టాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూగతంలో మన నియోజకవర్గము నుండిగెలిచిన ఏ ఒక్క మంత్రి కూడామీ కష్టాన్ని తీర్చలేదని,కేవలం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల వరకే పరిమితం అయ్యారని,ఏ ఒక్కరోజు కూడా కేంద్రం నుండి నిధులు తెచ్చి అభివృద్ధి చేసింది లేదనిఅన్నారు.గతంలో కేంద్ర మంత్రిగా ఉన్న బలరాం నాయక్ అనేక గురు కులాలను,ఏకలవ్య పాఠశాలలు,రహదారులుఅనేక అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు.ఈ ఒక్కసారిబలరాం నాయక్ కి ఓటు వేసిఅత్యధిక మెజారిటీ ఇచ్చి కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యేలా ప్రోత్సహించాలని అన్నారు.గెలిచాక పనులు చేయకపోతేతిరిగి ఎన్నికల సమయంలో మీ ముందుకు వచ్చి ఓటు అడగను అని హామీ ఇచ్చారు. గతంలోఉపాధి హామీ పథకాన్ని సోనియాగాంధీప్రవేశపెట్టారని ,కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచాక ఉపాధి హామీ రోజు కూలీకి 400 చేస్తామని అన్నారు.గత ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండిరేషన్ కార్డులు కొత్త పింఛన్లు అమలు చేయలేదని,జూన్ జూలై మాసాలలోకొత్త రేషన్ కార్డులు పింఛన్లు అమలులోకి తీసుకొస్తామని అన్నారు.ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగిం చుకొనికాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుయాదవ రెడ్డి,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులునాయిని సత్యపాల్ రెడ్డి,వైస్ ఎంపీపీ జెల్లవెంకటేష్,మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు, డిసిసి ఉపాధ్యక్షులుగుగులోతు బాలాజీ నాయక్,ప్రధాన కార్యదర్శికాసం లక్ష్మా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు కాలేరు మల్లేశం,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గోగుల అశోక్ గౌడ్,మం డల నాయకులుపట్నం శెట్టి నాగరాజు,పెరుమాండ్ల మల్లేశం గౌడ్,వెలిశాల దేవేం దర్ రావు,బండారి మల్లయ్య,తుళ్ల ప్రణయ్,వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షుడుడేగల వెంకన్న,పల్లె యాకయ్య,పిట్టల మురళి,మల్లయ్య, ఎంపీటీసీ ఎల్దిగోవర్ధన్, నాయకులుగౌస్ పాషా,గంగిడి ఎల్లారెడ్డి,తదితరులు ఉన్నారు2

## మాయమాటలతో మళ్ళీ మోసపోవద్దు

### - ఎంపీ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిద్దాం

### - జడ్పిటిసి శారదా రవీందర్

మరిపెడ, మే 07,మేజర్ న్యూస్(సూర్య):కాంగ్రెస్ పార్టీ మాయమాటలతో మళ్ళీ మోసపోవద్దని మరిపెడ జెడ్పిటిసి తేజావత్ శారదా రవీందర్ నాయక్ అన్నారు. మహబూబాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి కవిత గెలుపునకు కాంక్షిస్తూ మంగళవారం మరిపెడ మండలంలోని వాల్యా తండా,అజ్మీర తండా, డిఎస్ఆర్ తండా, కొట్యా తండ,గ్రామపంచాయతీలో స్థానిక నాయకులతో కలిసి విస్తృత ప్రచారం చేశారు. బిఆర్ఎస్ అభ్యర్థి మాలోతు కవిత కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని,మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని పేరు ఉన్నారు.రైతులకు రైతుబంధు సహాయం రైతులు పొలాలు దున్నే టైంలో ఇచ్చేవారని కానీ ఇప్పుడు





కోత సమయంలో రైతుబంధు ఇవ్వడం ఆశ్చర్యకరమన్నారు.గడిచిన పదేళ్లలో రైతాంగాన్ని కాపాడుకున్న ఘనత కెసిఆర్ కు దక్కుతుందన్నారు. బిఆర్ఎస్ పాలనలో రైతులకు తాగు నీటికి ఇబ్బందులు లేవని తెలిపారు.కాంగ్రెస్ పాలనలో పంట పొలాలకు నీరు అందక ఎండిపోయాయని వారు ఆరోపించారు సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందన్నారు.గ్రామాలలో తాగునీటి ఎద్దడి కనిపిస్తుందని రైతులకు రుణమాఫీ చేయకుండా ఇప్పుడు ఎన్నికల సమయంలో పంద్రాగస్టున చేస్తామంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మోసపూరిత మాటలు చెబుతుందని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో ప్రజలు కేసీఆర్ కు అండగా నిలిచారని కారు గుర్తుకు ఓటు వేసి పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కవితను అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొట్యా తండ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ తనయుడు బాలాజీ నాయక్,వాల్యా తండా మాజీ సర్పంచ్ తనయుడు శంకర్ నాయక్,డిఎస్ఆర్ తండా మాజీ సర్పంచ్ రమా రెడ్యానాయక్,గ్రామ బిఆర్ఎస్ నాయకులు రవి నాయక్,నరేష్ నాయక్,కాశ్య నాయక్, కమలమ్మ,బిచ్చు నాయక్ ,శ్యామ్,బాలు,విష్ణు, తదితరులు పాల్గొన్నారు

## కాం(గ్రెస్‌లో చేరనున్న బి.ఆర్.ఎస్ నాయకులు ?

### గీసుగొండలో మారనున్న రాజకీయ సమీకరణాలు

గీసుగొండ మే 7 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని బి.ఆర్.ఎస్ పార్టీలోని ఓ కీలక నాయకుడితో పాటు,మాజీ సర్పంచ్ లు ,నాయకులు త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికే మండలంలో కొందరు బి.ఆర్.ఎస్ నాయకులు కొండా దంపతులు, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా మరో బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు ఓ మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకొనున్నట్లు తెలుస్తుంది బి.ఆర్.ఎస్ నుంచి చాల మంది నాయకులు ఆయనతోపాటు కాంగ్రెస్ లో చేరుతరంటు వినికిడి. కాగా ఇప్పటికే కాంగ్రెస్ లో గ్రూపు రాజకీయాలు నడుస్తుండగా మరో కీలక నేత కాంగ్రెస్ లో చేరితే గీసుగొండలో రాజకీయ సమీకరణాలు మారనున్నాయి.

## బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి సుదీర్ కుమార్ ను గెలిపించాలి

### బి.ఆర్.ఎస్ పార్టీకి నమ్మక ద్రోహం చేసిన కడియంను ప్రజలు నమ్మరు

### పసుల రాజేందర్ బి.ఆర్.ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు



గీసుగొండ మే-7 (మేజర్ న్యూస్ సూర్య): వరంగల్ ఎంపీ అభ్యర్థి సుదీర్ కుమార్ గెలుపు కోసం బి.ఆర్.ఎస్ నాయకులు కృషి చేసి భారీ మెజారిటీ అందివ్వాలని గీసుగొండ బి.ఆర్.ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు పసుల రాజేందర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోసం మోసపూరిత హామీలు ఇస్తుందని,ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే స్థితిలో లేరని అన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీలో పదవులు అనుభవించి కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరిని ప్రజలు నమ్మరని కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలే ఇప్పుడు ఉన్నాయని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులైనా కొత్తగా చేసింది ఎం లేదని ఆరోపించారు.రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సుదీర్ కుమార్ కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

## డోర్నకల్ పోలీస్ వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం




డోర్నకల్ మే 07: మేజర్ న్యూస్ (సూర్య): రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో డోర్నకల్ మండలం ఉయ్యాలవా లో పోలిస్ అవగాహన కార్యక్రమం,అందనాలపాడు లో పోలిస్ కళాజాత ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని సిఐ ఉపేందర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి డిఎస్పీ తిరుపతి రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రజలను చైతన్య పరిచారు .వారు మాట్లాడుతూ గ్రామాల్లో మంత్రాలు, మూడ నమ్మకాలు, చెడువ్యసనాలు, బాల్యవివాహాలు,ఆన్లైన్ గేమ్స్, గుట్కా, మత్తు పదార్థాల విక్రయం,మెదలైనవి అరికట్టేందుకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# మెటీరియల్ పంపిణీ సమయంలో చాలా జాగ్రత్త వహించాలి



### జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



భూపాలపల్లి రూరల్ మే 07,మేజర్ న్యూస్ సూర్య: డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, మెటీరియల్ పంపిణీకి ఏలాంటి ఇబ్బందులు రావొద్దని, చాలా జాగ్రత్తలు వహించాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు.మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాటు చేయు స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు నిర్వహణలో భాగంగా ఈ నెల 13 వ తేదీన నిర్వహించే ఎన్నికల్లో భూపాలపల్లి నియోజక వర్గ వ్యాప్తంగా 317 పోలింగ్ కేంద్రాలు ఎర్పాటు చేశామని, వాటిని 30 సెక్టర్లుగా విభజించడం జరిగిందని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం లో 30 కౌంటర్లు ఏర్పాటు చేసి కౌంటర్ల ద్వారా ఎన్నికల విధులలో పాల్గొనే పి.ఓ.లు, ఏ.పి.ఓలు,ఓ.పీ.ఓ లు సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని డిస్ట్రిబ్యూషన్ కౌంటర్ల ద్వారా అందించి ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఈవిఎం యంత్రాలు, పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో ర్యాండమైజేషన్ ప్రక్రియ ప్రకారం పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవిఎం యంత్రాలను సరి చూసి అందజేయాలని కలెక్టర్ తెలిపారు. రిజర్వ్ పోలింగ్ సామాగ్రి, ఈవిఎం యంత్రాల సెక్టార్ అధికారుల వద్ద ఉంటాయని, పోలింగ్ సమయంలో సమస్యలు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారులు రిజర్వ్ ఈ.వి.ఎం యంత్రాలతో భర్తి చేయాలని అన్నారు. పటిష్ట పోలీస్ భద్రత మధ్య సెక్టార్ అధికారులు పని చేయాల్సి ఉంటుందని తెలిపారు.మున్సిపల్ సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మంగిలాల్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, తహసిల్దార్ శ్రీనివాసులు, , ఆర్.ఐ ప్రదీప్‌పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి



### ఎన్నికల విధులు సక్రమంగా నిర్వర్తించాలి

చెన్నారావుపేట మే 7 (సూర్య మేజర్ న్యూస్): గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఆశాజ్యోతి మండల సమైక్య కార్యాలయంలో గ్రామ సంఘ అధ్యక్షులకు, క్షేత్రస్థాయి సిబ్బందికి మండల సమైక్య అధ్యక్షురాలు ఖర్దూరి హైమ అధ్యక్షతన ఓటు హక్కు పై అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ముక్కెర ఈశ్వర్ పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో వికలాంగ, వయోవృద్ధుల మండల సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా గతంలో మాదిరిగా క్షేత్రస్థాయి సిబ్బందిగా వివోఏలు నిబద్ధతతో పూర్తిస్థాయిలో పనిచేసి 100 శాతం వయోవృద్ధుల, వికలాంగుల ఓటింగ్ సరళిని పెంచే విధంగా కృషి చేయాలన్నారు.బూత్ లెవెల్ సిబ్బందితో కోఆర్డినేషన్ చేసుకొని స్పష్టమైన రూట్ మ్యాప్ తో పికటింగ్ డ్రాపింగ్ తో గుర్తించబడిన వయోవృద్ధులకు, వికలాంగులకు, ఎవరిపైనా ఆధారపడకుండా స్వేచ్ఛగా ఓటు వేసే విధంగా ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం ఏర్పాటు చేస్తున్న రవాణా సౌకర్యము, వీల్ చైర్ సౌకర్యాన్ని అందిస్తూ వివో ఏలు విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును బాధ్యతాయుతంగా ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో లక్ష్మీ, సుజాత, స్వరూప, వివిధ గ్రామాల ప్రతినిధులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు కట్టయ్య, మంజుల, శ్రీలత, క్షేత్రస్థాయి సిబ్బంది అస్మా, సుధ మంజుల, ఐలయ్య , శ్యామ్, కుమారస్వామి, సమైక్య సిబ్బంది రజిత, ఉమ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న బిఆర్ఎస్



కన్నాయిగూడెం, మే 07(మేజర్ న్యూస్ సూర్య ): బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మరియు ములుగు జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నాగజ్యోతి ఆదేశాల మేరకు కన్నాయిగూడెం మండల అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య ఆధ్వర్యంలో కన్నాయిగూడెం మండలంలోని గూర్రేవుల, రాజన్నపేట గ్రామపంచాయతీ పరిధిలో ఇంటింటి ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి అయిన మాలోత్ కవిత కారు గుర్తు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించవలసిందిగా కోరడం జరిగినది.మరియు భూపతిపురం, చిట్యాల గ్రామాలలో గడపగడపకు వెళ్లి ప్రచారం చేయడం జరిగింది.మండల అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అయ్యాక రైతుబంధు ఇస్తానని ఇచ్చిండు, పెన్షన్ మొదట 1వెయ్యి రూపాయలు తరువాత 2వేల రూపాయలు ఇచ్చిండని,పేదింటి ఆడబిడ్డ పెళ్ళికి 1లక్ష నూటపదహార్లు మరియు కేసిఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్లు ఇచ్చారన్నారు.రైతులకు నాణ్యమైన 24 గంటల కరంటు సరఫరా ఇచ్చామన్నారు.అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిండు కానీ ఇంతవరకు హామీలు అమలు కాలేదన్నారు.రైతుబంధు ఎకరాకు 15వేలు, కౌలు రైతులకు ఎకరాకు 15వేలు,వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12వేలు, వరి పంటకు క్వింటాలుకు 5వందలు బోనస్,18 ఏళ్ళు దాటిన మహిళలకు నెలకు 25వందలు ఇస్తామన్నారు. ఇప్పటి వరకు ఇయ్యలేదన్నారు.అదేవిధంగా ఆసరా పెన్షన్ 4వేలకు పెంచుతామన్నారు. నిరుద్యోగ యువతకు నెలకు 4వేలు ఇస్తామన్నారు. 24 గంటల కరెంటు ఇస్తామన్నారు.డిసెంబర్ 9న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే 2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.ఇందులో ఏది కూడా అమలు చేయడం లేదు హామీలు ఇచ్చి మోసం చేసిన రేవంత్ రెడ్డికి ప్రజలు ఓటు తో బుద్ధి చెప్పాలన్నారు.మహిళలు నెత్తిన బిందే పెట్టుకుని మోయకూడదనే లక్ష్యంతో మిషన్ భగీరథ పథకాన్ని కేసీఆర్ నిర్మిస్తే, ఇప్పుడు త్రాగునీరు సరఫరా చేయలేక పోతున్నారు






అనిసుబ్బుల సమ్మయ్య ఓటర్లకి వివరించడం జరిగింది.పంటలు వేసిన తరువాత ఎంక్వైరీ చేసి రైతుబంధు ఇస్తామని కాంగ్రెస్ మంత్రులు అంటున్నారు రైతుబంధు అనేది పంట పెట్టుబడి కోసం ఇచ్చేది అని గుర్తు చేశారు.కాంగ్రెస్ నాయకులకు ఓట్లు, అధికారం కావాలి. ప్రజల కష్టాలు అవసరాలు పట్టించుకోని వాళ్ళు మనకు వద్దని ప్రజలకు వివరించారు.కార్యకర్తలు అందరు గట్టిగా పనిచేసి మన పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవితక్కను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అమలుకాని మోసపూరిత హామీల గురించి మండలంలోని ఓటర్లకి వివరించాలన్నారు. ఢిల్లీ పెద్దల మెడలు వంచి రాష్ట్రానికి నిధులు తెచ్చేదే ఒక్క బిఆర్ఎస్ ఎంపీలు మాత్రమే అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు,మాజీ సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు,అనుబంధ కమిటీల అధ్యక్షులు, యూత్ నాయకులు, సోషల్ మీడియా వారియర్స్,తదితరులు పాల్గొన్నారు.



## వెంకటాపురంలో వర్షం బీభత్సం

## చల్లగా మారిన వాతావరణం

వెంకటాపురం నూగూరు మే 7 మేజర్ న్యూస్ సూర్య: వెంకటాపురం మండలంలో వర్షం బీభత్సం సృష్టించింది. మండలంలోని పలు గ్రామాలలో గాలివాన, వడగండ్లతో బీభత్సం సృష్టించింది. మండల పరిధిలోని గ్రామాలలో వడగండ్ల వాన మధ్యాహ్నం ఒంటిగంట నుండి మూడు గంటల దాకా కురిసిన ఈ వర్ష బీభత్సం సృష్టించింది. తాటి చెట్లపై పిడుగులు పడ్డాయి రేకుల షెడ్లు ఎగిరి 20 అడుగుల దూరంలో పడిపోయాయి. మూడు గంటల నుండి నుంచి పలు గ్రామాల్లో విద్యుత్ కు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ అంతరాయం ఏర్పడటంతో మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు మరోవైపు మండల పరిధిలో ఎండ వేడిమి 45 నుంచి 46 డిగ్రీలు నమోదవుతూ నిప్పుల కొలిమిగా మారిన వెంకటాపురంమండలం మంగళవారంకురిసిన వర్షానికి కాస్త చల్లబడింది. సుమారు గంటసేపు భారీ ఈదురు గాలులతో ఉరుములు మెరుపులతో కురిసిన వర్షం వాతావరణం ఒక్కసారిగా చల్లగా మారిపోయింది. ఈ వర్షంతో రైతులకు వేసవి సాగు చేసుకోవడానికి సరిపోతుందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



## బలరాం నాయక్ గెలుపే ధ్యేయంగా ముమ్మర ఇంటింట ప్రచారం



కేసముద్రం, మే 7, మేజర్ న్యూస్ (సూర్య): మానుకోట పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు ప్రభురాణి ఆధ్వర్యంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ నాయకులు ఓలం రమేష్, మహమ్మద్ అయూబ్ ఖాన్, మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, మండల కాంగ్రెస్ నాయకులు తరాల అర్చన వీరేష్ యాదవ్ తదితరులు కేసముద్రం స్టేషన్ లోని బడి తండాలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించి, చేతి గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు పరాంకుశం అన్నపూర్ణ శ్రీహరి, బానోత్ బాలు నాయక్, ఏడు నూతల విజేందర్ రెడ్డి,బిర్రు యుగేందర్, మాద రమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## పోరిక బలరాంనాయక్ గెలుపు ఖాయం

### చెన్నారావుపేట మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి

చెన్నారావుపేట మే 7 (సూర్య మేజర్ న్యూస్): మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ గెలుపు ఖాయం అని చెన్నారావుపేట మాజీ ఎంపీపీ, ఎల్లాయగూడెం గ్రామ క్లస్టర్ ఇంచార్జి కేతిడి వీరారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని ఎల్లాయగూడెం గ్రామంలో మంగళవారం ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో పాటు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ప్రజలకు చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టి అభ్యర్థి బలరాంనాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు జినుకల కనకమల్లు, బోడ మాణిక్యం తండా గ్రామ అధ్యక్షులు భూక్య నర్సు నాయక్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, చిప్ప లక్ష్మణ్, భాషబోయిన బిక్షపతి, రమేష్, భాషబోయిన వెంకటేశ్వర్లు, పానుగంటి కొమురయ్య, భాషబోయిన జనార్ధన్, నూకల ముత్తయ్య, పోతరాజు నరసయ్య, బత్తిని వీరన్న, ఎదురబోయిన భద్రయ్య, పుటికల రాజు, రూపిక వెంకన్న, సౌరపు సాంబరాజు, మాసాని ప్రసంగి, భాషబోయిన మహేష్, భూక్య భోజ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే గ్రామాల సమగ్రాభివృద్ధి



## బిఆర్ఎస్, బిజెపిలకు తగిన బుద్ధి చెప్పాలి

## పోరిక బలరాం నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

## నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

## మాజీ సర్పంచులు, సొసైటీ డైరెక్టర్లు, బిఆర్ఎస్ నాయకులు పలువురు కాంగ్రెస్‌లో చేరిక

చెన్నారావుపేట మే 7 (సూర్య మేజర్ న్యూస్): కాంగ్రెస్ పాలనలోనే గ్రామాలు సమగ్రాభివృద్ధి చెందుతాయని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో దుర్మార్గమైన పరిపాలన అందిస్తున్న బిజెపి, మాయ మాటలు చెప్పి మరోసారి మోసం చేయాలని తిరుగుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులకు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఐదు గ్యారంటీలను మూడు నెలల్లోనే నెరవేర్చమన్నారు. గ్రామాల్లోని పేద ప్రజల బ్రతుకులు మారాలంటే ఇందిరమ్మ రాజ్యం తోనే సాధ్యమవుతుందన్నారు. ప్రజలను మోసం చేయడానికి మళ్లీ గ్రామాలలో బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు తిరుగుతున్నారని ఈ నెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి తగిన బుద్ధి చెప్పాలని ఆయన సూచించారు. అనంతరం పత్తి నాయక్ తండ గ్రామ మాజీ సర్పంచ్ జాటోత్ స్వామి నాయక్, సూర్యాపేట తండా గ్రామ మాజీ సర్పంచ్ ధారావత్ కిషన్, పత్తి నాయక్ తండ బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ధరావత్ రాములు, మాజీ ఉప సర్పంచ్ లు బానోతు బిక్కి, జాటోతు పత్ని, ధారావత్ జయరాం, అమీనాబాద్



సొసైటీ డైరెక్టర్లు అనుముల యాకాంతం, అలువాల శాంతమ్మ, భూక్య హుస్సేన్, అక్కల్ చెడ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు బాదావత్ పెద్ద వీరు, మాజీ ఉపసర్పంచ్ బాదావత్ రవితేజ, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు బాదావత్ రవి, లావుడియా రాంసింగ్, ఇస్లావత్ రామ్ చంద్రు, ఒంటరి రాజులతో పాటు మరికొందరు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ కండువాలు కప్పి ఎమ్మెల్యే మాధవరెడ్డి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మోహన్ లాల్, జిల్లా అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు, పిసిసి సభ్యులు పెండెం రామానంద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సాదు మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధన రమేష్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, బొంత శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు తాళ్లపెల్లి నరసయ్య, యూత్ మండల అధ్యక్షులు బండి హరీష్, అక్కల్ చెడ మాజీ సర్పంచ్ తూటి పావని, మహమ్మద్ అమిరుద్దీన్, పోలెపల్లి బిక్షపతి, జోరు వీరయ్య, చెవ్వ వెంకటేశ్వర్లు, కుండె కుమార స్వామి, కోరె కుమార స్వామి, చిట్టె రవి, మెంతుల రమేష్, గుగులోతు ఈర్య, వనపర్తి శోభన్, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బారాసతోనే ప్రజలందరికీ భరోసా

### మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

నెల్లికుదురుమే7 మేజర్ న్యూస్(సూర్య): ప్రజలందరూ మార్పు కోరుతూ కాంగ్రెస్ ని గెలిపిం చారనికానీకాంగ్రెస్ మాటలవరకే ఉంటుందని నిజానికి బారాసతోనేప్రజలందరికీ భరోసఅని మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోఎంపీ అభ్యర్థి మాలోతుకవితను తిరిగి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఉపాధి హామీ కూలీలతో విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు.అనంతరం శంకర్ నాయక్ మాట్లాడుతూ అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలుప్రవేశపెట్టి ప్రజలఆశీర్వాదాలతో9 సంవత్సరాలు సవ్యంగా సాగిందని,ఎన్నికల పేరుతోబూటకపు హామీలు చేస్తూప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. మత ప్రచారాలు చేసే బిజెపిని నమ్మొద్దని,అబద్ధపు ఒట్లు వేసేకాంగ్రెస్ ని దరిచేరని యవద్దని,ఇప్పటికైనా ప్రజలందరూ వాస్తవానికి వచ్చి తిరిగి కారు గుర్తుకు ఓటేయాలనిఅన్నారు. అనంతరం ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి,సొసైటీ చైర్మన్ దేవేందర్ రావు,ఎంపిటిసిల పోరం కన్వీనర్ బత్తిని అనిల్ గౌడ్,ఎంపీటీసీ వాణి,మండలంలోని నల్లగుట్ట తండా,రాజుల కొత్తపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ గెలుపునుఆశిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పరిపాటి వెంకటరెడ్డి,వెన్నాకుల శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసంరమేష్ ,మాజీ సర్పంచ్ బారాసపార్టీ జిల్లా నాయకులు నల్లాని నవీన్ రావ్,పులి రామచంద్రు,పట్టణ అధ్యక్షులు గొట్టుముక్కుల ఆది రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు బానోతు భీముడు,తుళ్ళ సంధ్యా వెంకటేశ్వర్లు,మాజీ రైతు కన్వీనర్ వినోద్ రెడ్డి,గ్రామపార్టీ అధ్యక్షులు చినూరి మధుకర్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టిని తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు

పర్వతగిరి( మే 7) సూర్య న్యూస్: పర్వతగిరి మండలంలోని దౌలత్ నగరం చెరువు నుండి మట్టిని ఎటువంటి ప్రభుత్వ అనుమతి పత్రాలు లేకుండా దొంగతనంగా హిటాచితో తవ్వి తరలిస్తున్నారు అనే సమాచారంతో పర్వతగిరి ఎస్సై జి వెంకన్న తన సిబ్బందితో వెళ్లి ఒక హిటాచి ఒక టిప్పర్ మరియు మూడు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. మట్టని తరలిస్తున్న 8 మంది వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# భారీ వర్షం ఈదురు గాలులతో నేల వాలిన చెట్లు

### వరి పంటలకు భారీ నష్టం...ఆందోళనలో రైతాంగం

గణపురం మే 07 మేజర్ న్యూస్ సూర్య: మంగళవారం కురిసిన భారీ వర్షాలు ఈదురు గాలులకు చెట్లు నేలవాలాయి. ఉదయం ఒక మోస్తరు వర్షం కురిసినప్పటికీ మధ్యాహ్నం సమయంలో భారీగా ఈదురు గాలులు రావడంతో గణపురం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో చెట్లు నేలకూలాయి. ముఖ్యంగా వరి పంటలకు భారీ నష్టం వాటిల్లింది ఇప్పటికే మండలంలో వరి





కోతలు ప్రారంభమైనప్పటికీ మరో వారం రోజుల్లో ఊపందుకొనున్నాయి. ప్రస్తుతం వరి పంటలు రైతులకు చేతికందే దశలో ఉండగా భారీ వర్షాలు రైతుల పాలిట శాపంగా మారాయి. మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షంతో కోత దశలో ఉన్న వరి పంటలు మండల వ్యాప్తంగా నేల వాలాయి. దీంతో రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చేతికందే దశలో వరి పంట చేజారి పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





## కాళేశ్వర ముక్తేశ్వర పుణ్య క్షేత్రాన్ని దర్శించుకున్న సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి దంపతులు

మహాదేవపూర్ మే 07 మేజర్ న్యూస్ సూర్య: సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి దంపతులు కాళేశ్వర, ముక్తేశ్వర పుణ్యక్షేత్రాన్ని మంగళవారం దర్శనం చేసుకున్నారు. కాళేశ్వరం మేడిగడ్డ మ్యారేజ్ ను పరిశీలించడానికి వచ్చిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి పినాకి చంద్ర గోష్ సతీ సమేతంగా దర్శించుకుని దేవాలయంలో పూజలు నిర్వహించారు. ముక్తేశ్వర స్వామి ఆలయ అధికారులు పూర్ణ పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామి వారి శేష వస్త్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ నీటి పారుదల శాఖ సెక్రెటరి ప్రశాంత్ పాటిల్, వివిధ శాఖ అధికారులు,ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్,అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ప్రధాని మోడీ రాక



హనుమ కొండ సూర్య ప్రతినిధి, మే 07, మేజర్ న్యూస్ : ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం హనుమకొండ జిల్లాకు రానున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ రెండవ సారి జిల్లా కు వస్తున్నారు. ప్రధాని మోడీ రాక సందర్భంగా గ్రేటర్ ముస్తాబైంది. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో బిజేపి పార్టీ నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆయా నియోజకవర్గాల నుంచి జన సమీకరణ కు సిద్ధం చేశారు. అసెంబ్లీ వారిగా బహిరంగ సభ కు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఉదయం 11.30 నిమిషాలకు ప్రధాని మోడీ మామునూరు ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. 11.50 నిమిషా లకు సభ ప్రాంగణానికి చెరుకకొని అభ్యర్థి గెలుపు కోసం ప్రసంగిస్తారని బిజేపి నేతలు తెలిపారు.


బిజేపి శ్రేణుల్లో జోష్.......

ప్రధాని నరేంద్ర మోడీ జిల్లా కు రానున్నడంతో బిజేపి శ్రేణులలో జోష్ నెలకొంది. ప్రధాని నరేంద్ర మోడీ జిల్లాకు రావడం ఇది రెండవ సారి . మొదట సారి అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వచ్చారు. ప్రధాని రెండవ సారి జిల్లా కు రానున్న నేపథ్యంలో మోడీ సభ ను దిగ్విజయం చేసేందుకు బిజేపి శ్రేణులు శ్రమిస్తున్నారు. దాదాపు లక్ష మంది జన సమీకరణకు లక్ష్యంగా పని చేస్తున్నారు.



# అంతా పరిశీలించాం నివేదిక ప్రభుత్వానికి అందజేస్తాం

మహాదేవపూర్ మే 07 మేజర్ న్యూస్ సూర్య: ప్రాజెక్టు మొత్తం పరిశీలించామని పూర్తి నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని కాళేశ్వరం ప్రాజెక్టు జ్యుడిషియల్ కమిషన్ ఛైర్మన్ రిటైర్డ్ జస్టిస్ పినాకి చంద్ర గోష్, ఇరిగేషన్ కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్ లు అన్నారు. మంగళవారం మేడిగడ్డ బ్యారేజీని సందర్శించారు.ఈ సందర్భంగా రిటైర్డ్ జస్టిస్ పినాకి చంద్ర గోష్ కి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎస్పీ కిరణ్ ఖరే పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికారు. 20 నంబర్ పిల్లర్ మేజర్ గాను, 19, 21 పిల్లర్లు పాక్షికంగా కుంగిన పిల్లర్లను కమిషన్ కు సంబంధించిన అధికారులు, నిపుణుల బృందం మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించారు. మేడిగడ్డ బ్యారేజ్ పై ఏడో బ్లాకులో వంతెన పై కాలి నడకన సాగుతూ అణువణువునా పరిశీలించారు. ఏడవ బ్లాక్ లో 20 పిల్లర్ దెబ్బతిన్న ప్రాంతాన్ని చూసి అధికారుల నుంచి వివరాలను





సేకరించారు. బ్యారేజి దిగువకు చేరుకొని19, 20, 21 పిల్లర్లను పరిశీలించారు. పిల్లర్లు కింది భాగంలో వచ్చిన పగుళ్లను పరిశీలించారు. మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతిన్న పరిస్థితులు, పిల్లర్లు కుంగుబాటు పై పలు అంశాలపై అధికారుల ద్వారా వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా జ్యుడిషియల్ కమిషన్ ఛైర్మన్ రిటైర్డ్ జస్టిస్ పినాకి చంద్ర గోష్ మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజీ కుంగిన విషయం పై ప్రభుత్వం విచారణకు ఆదేశించిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో కమిషన్ పర్యటన చేయడం జరుగుతుందని, ఇరిగేషన్ శాఖ నిపుణులతో కలిసి మేడిగడ్డ బ్యారేజి పరిశీలించడం జరిగిందని తెలిపారు.పరిశీలనలో వెలుగులోకి వచ్చిన విషయాల పై ప్రభుత్వానికి నివేదిక అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓ అండ్ ఎం జనరల్ అనిల్ కుమార్, ఓ అండ్ ఎం ఈఎన్సీ నాగేందర్ రావు, సిఈ సుధాకర్ రెడ్డి, క్వాలిటీ కంట్రోల్ సి ఈ వెంకట కృష్ణ, ఈ ఈ తిరుపతి రావు, ఎల్ అండ్ టి ప్రాజెక్టు మేనేజర్ రజనీష్ తదితరులు పాల్గొన్నారు.

# యాంకలైజింగ్ స్పాండిలైటిస్ అనే జబ్బు పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి



## సీనియర్ రుమటాలజిస్ట్ డాక్టర్ నరేష్

హనుమకొండ టౌన్, మే 7, మేజర్ న్యూస్: యాంకలైజింగ్ స్పాండిలైటిస్ అనే జబ్బు పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి అని ప్రముఖ వైద్యులు డాక్టర్ నరేష్ అన్నారు.మంగళవారం ప్రపంచ యాంకలైజింగ్ స్పాండిలైటిస్ దినోత్సవం సందర్భంగా డాక్టర్ నరేష్ ఆర్థరైటిస్ అండ్ రుమాటిజం సెంటర్ నందు ప్రముఖ రుమటాలజిస్ట్ డాక్టర్ నరేష్ మాట్లాడుతూ యాంకలైజింగ్ స్పాండిలైటిస్ అనే జబ్బు ఎక్కువగా మధ్య వయసు వాళ్లలో కనిపిస్తుంది అని అన్నారు. అందులో ఎక్కువగా మగవారిలో కనిపిస్తుంది అన్నారు.జబ్బు యొక్క లక్షణాలు వివరిస్తూ ఈ జబ్బుతో బాధపడే వాళ్లలో నడుము మరియు మెడ నొప్పులతో బాధపడతారు ముఖ్యంగా ఉదయం సమయంలో ఎక్కువగా ఉంటుంది అన్నారు.

వీటితోపాటు కీళ్లలో నొప్పితో కూడిన వాపులు కీళ్లు బిగిసకపోవడం ఉంటాయి అని అన్నారు ఇలాంటి లక్షణాలతో బాధపడేవాళ్లు వెంటనే కీళ్ల వైద్య నిపుణులను కలిసి తగిన పరీక్షలు చేయించుకొని చికిత్స తీసుకుంటే జబ్బు పూర్తిగా తగ్గి ముఖం పడుతుంది అన్నారు ఇందులో భాగంగా డాక్టర్ నరేష్ పేషంట్లతో మాట్లాడుతూ వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.